గోవా జానపద గాథలు-కథకులు

రచయిత
వి.ఎస్. సుఖ్తంకర్
అనువాదం
పోలసుబ్బి పద్మరాజు

[జానపద గాథలు సామాన్యంగా మారవు. గోవా ప్రజలు ఈనాటికీ ఈ కథలను చెప్పుకుంటూ ఉంటారు. అయితే ఆ చెప్పుకునే ప్రజల జీవితాలు ఎంతగానో మారిపోయాయి. ఈ రచనల్లో ప్రతిబింబితమయ్యేది నలభై ఏళ్ళక్రిందట ఈ రచయితను, అతని చిన్నతనంలో, ముగ్ధుణ్ణి చేసిన సామాజిక వాతావరణం. ఆనాటి గోవా జీవితానికి రచనలు ప్రతిబింబాలు. చదువరులు అది మనసులో ఉంచుకుని ఈ రచనలు చదవాలని రచయిత మనవి.]

ప్రతి జానపద గాథలు చదివేవారికి గోవా గురించి కొద్దిగా చెప్పాలి.

గోవా భారతదేశం పశ్చిమతీరం మీద ఉండే ఒక చిన్నదేశం. ఈ పచ్చనిసీమ వైశాల్యం 1400 చదరపు మైళ్ళుట. నిలువుగా అరవయి మైళ్ళ, అడ్డంగా ముప్పయి మైళ్ళ కన్నా కూడా ఎక్కువగా ఉండదు. ప్రపంచంలోకెల్లా సుందరమయిన ప్రదేశాలలో ఒకటయిన గోవా తూర్పున పశ్చిమ గిరులు, పడమట అరేబియా సముద్రమూ ఉంటాయి. తూర్పునే సహ్యాద్రి కొండలు కూడా ఉంటాయి. ఇక దక్షిణం వైపు కెనరా జిల్లా, ఉత్తరాన టిరాకోల్ నది ఉంటాయి. జనాభా ఆరులక్షలు. ఇందులో 60 శాతం హిందువులు, 40 శాతం క్రైస్తవులు. సంవత్సరానికి 105 అంగుళాల వానతో, దట్టమయిన వృక్ష సంపదతో, కొండలతో, లోయలతో, నదులతో, జలపాతాలతో చూపరులని సమ్మోహింప చేసే ఈ ప్రదేశాన్ని ఇంగ్లీషులో 'లాండ్ ఆఫ్ ఎన్చాన్ట్మెంట్' అన్నారంటే ఆశ్చర్యంలేదు.

ఒకదేశం మానసిక అభివృద్ధిని అక్కడి అక్షరజ్ఞానం కలవారి సంఖ్యని బట్టికాక అక్కడి జానపద సాహిత్యాన్ని పట్టి నిర్ణయించేట్లయితే, గోవా సంస్కృతి కల దేశమనే అనాలి.

ఏ దేశం జానపద సాహిత్యమయినా ఆదేశం మనోప్రవృత్తిని ప్రతిబింబిస్తుంది. కాని అక్కడి సాంఘిక పరిస్థితి ఈ ప్రతిబింబం ఎంత స్పష్టంగా ఉండాలో నిర్ణయిస్తుంది. గోవా జానపద సాహిత్యం విశిష్టతకి కారణం అక్కడి ప్రజల జీవితంలో కనిపించే ప్రత్యేక అంశాలేనేమో!

ముఖ్యమయిన మూడు అంశాలలో మొదటిది భాషకి సంబంధించినది. గోవాలో క్రైస్తవులూ, హిందువులూ కూడా 'కొంకణి' మాట్లాడుతారు. కాని ఈ భాషకి 'సాహిత్యం' లేదు. ప్రస్తుతం, కొంకణి భాష పుట్టుపూర్వోత్తరాలని గురించీ, స్వభావాన్ని గురించీ పెద్ద వాదవివాదాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో సుప్రసిద్ధ పండితుడూ, గోవా దేశీయుడూ అయిన ప్రొఫెసర్ డి. డి. కోశాంబి 'మిథ్ ఎండ్ రియారిటీ'లో అన్నమాటలు గుర్తుకి తెచ్చుకోవటం అవసరం అనుకుంటాను. కోశాంబి కేవలం పండితుడు మాత్రమే. ఆయనకి రాజకీయంగా ఏ పక్షపాతమూ లేదు.

"ఇంతవరకూ దొరికిన సాక్ష్యం, ప్రాచీనకాలంలో కొంకణి మాట్లాడేవారు [illegible] గంగానదీతీర సమతల ప్రదేశం నుంచి వలస వచ్చినట్లు సూచిస్తుంది...గోవా భాష, 'కొంకణి' మీద ఆధునిక కాలాలలో పోర్చుగీస్ ప్రభావం చాలా ఉండినది. ఎన్నో అరబ్బు, పారసీక పదాలు వాడుకలోకి వచ్చాయి. కాని కొంకణి కన్నడమూ కాదు, కొందరు అనుకున్నట్లు మరాటీకి చెందిన ఒక మాండలికమూ కాదు. నిజానికి కొంకణి మరాటీ వలెనే సంస్కృత, ప్రాకృత భాషలలో నుంచి నేరుగా పుట్టినది. అయితే, కొంకణి భాషలో బెంగాలీ సంభాషణలోని, బీహార్, తూర్పు ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలలోని మాండలికాల వాడుకలని పోలిన అంశాలు ఎన్నో ఉన్నాయని స్వానుభవం మీద చెప్పగలను" అంటారు కోశాంబి.

కొంకణి భాషకున్న ఈ విశేష నిర్మాణమే దానిని కన్నడ, మహారాష్ట్ర భాషలలో కలిసిపోకుండా చేసి, దానికొక అందాన్నీ, విశిష్టతనూ ఇచ్చింది. 'సాహిత్యం' అంటూ ప్రత్యేకంగా లేకపోవటం వల్ల జానపద సాహిత్యం పెరిగి, గోవా ప్రజల శిక్షణ, వినోదాలకి తోడ్పడింది. భారతదేశంలోని తక్కిన భాషలకి వ్రాయబడిన సాహిత్యం ఎంతో ఉంది కాని గోవా ప్రజలకి జానపద సాహిత్యమే మిగిలింది.

గోవా జానపద సాహిత్యం స్వచ్ఛంగా ఉండటానికి మరొక కారణం ఉంది. ఒకదానిని పైన వర్ణించాను. ఈ రెండవ కారణం గోవా ప్రజల నిరాడంబర జీవితం, వారి సాంఘిక సంస్థల ప్రత్యేకత.

పోర్చుగీసువారి అత్యాచారాలని అందరూ ఖండిస్తారు. నాటిని ఖండించవలసినదే. విదేశీ పరిపాలన దుష్టమయినదే, కాని కొంతకాలం ఇక్కడ జరిగిన పరిపాలన అంత క్రూరంగా ఉండేదికాదు. 18 వ శతాబ్దం చివరి భాగంలో పోర్చుగల్ ప్రధాని 'మార్క్విస్ ఆఫ్ పొంబాల్' పోర్చుగీసు సామ్రాజ్యంలో న్యాయపరిపాలనకి కావలసిన విధానాలని కొన్నిటిని అనుసరించాడు. 1910 లో అధికారంలోకి వచ్చిన రిపబ్లికన్ ప్రభుత్వం కూడా సహృదయంతోనే ప్రవర్తించింది. 1928 లో డాక్టర్ సాలజార్ నియంత అయిన తర్వాతనే దేశపరిస్థితులు పూర్తిగా చెడిపోయాయి. పరిపాలన న్యాయంగా జరిగిన కాలం మాత్రం కొన్ని గోవా సాంస్కృతిక సాంప్రదాయాలకి మంచి దోహదం కలిగించింది.

'పొంబాల్ యుగం' లోని శాంతిభద్రతలూ ప్రజల సంతృప్తీ ఎటువంటివో శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ 1931 లో ప్రచురితమయిన [illegible] కథలసంపుటికి పీఠికలో సూచించారు.

"గోవా ప్రజలు అమాయకులు, వినయశీలి కలవారు, కల్లాకపటం ఎరుగని స్వచ్ఛమయినమనసులు కలవారు. ఒకరినొకరు గాఢంగా నమ్మేవారు. చిన్నపిల్లలవంటి మనస్తత్వాలు కలవారు. మొన్నమొన్నటి దాకా ఈ ప్రదేశంలో దొంగతనాలు ఎప్పుడోగాని జరిగేవికావు. మిగతా ప్రపంచం హత్యలు, మోసాలు దోపిడీలతో...గడగడలాడిపోతూ ఉంటే, గోవాలో జీవితం పురాతన మార్గంలో సాగిపోతూ ఉంటుంది. ఈ మార్గాన్ని నాగరిక జీవిత ప్రయోజనాలు భంగపరచలేదు."

ఎన్నో తరాలుగా భంగం లేకుండా సాగిపోయిన ఈ రకం గోవా ప్రజల జీవితం జానపద సాహిత్యం పుష్పించటానికి తోడ్పడింది.

విచిత్ర మేమిటంటే, గోవా స్త్రీలజీవితంలో విద్యాభ్యాసం వెనుకబడటం అక్కడి జానపద సాహిత్యం పెరగటానికి మరొక కారణం. స్త్రీ విద్యాభ్యాసం గోవా దేశంలో తక్కిన ప్రాంతాల కన్నా అర్ధశతాబ్దం వెనుకబడి ఉన్నది. ఇది అక్కడి హిందువుల విషయంలో మరింత నిజం. గోవాలో మొదటి బాలికల పాఠశాల 1930 దాకా స్థాపించలేదు. విద్యాభ్యాసంలేని ఆడవారంతా తమ పిల్లలకీ, పిల్లల పిల్లలకీ జానపద గాథలు చెప్పేవారు; ఇతర భారత స్త్రీలు చదువుకొనటం చేత పిల్లలకి ఈసప్, పంచతంత్రం, అరేబియన్ నైట్స్ కథలు చెప్పగలిగేవారు!

* * *

బొద్దుగా, ముద్దుగా ఉంటుంది నాలుగేళ్ళ అప్పూ. అన్నమింకా ఉడకలేదు. అప్పూకి ఆకలి. అప్పూకి అమ్మమీద కోపంవచ్చింది. బామ్మమీద అంతకన్నాను. బామ్మ మరి అప్పూ సొంతంగదా. మూతి మూరెడు చేసుకుని, కాళ్ళెత్తి దబ దబా అడుగులేస్తూ వంటింట్లోకి వెళ్ళింది. బామ్మ ఒళ్ళో గారంగా తలవాల్చి పడుకుని, "పొండి, నాకు అన్నం వద్దు, పాడూ వద్దు. ఇలాగే నిద్ర పోతానంతే...." అంది.

అప్పూబామ్మకి ప్రళయం వస్తోందని తెలుసు. ఇప్పుడింక మామూలు బుజ్జగింపులు పని చెయ్యవు. పిల్లల్ని గమ్మత్తు చెయ్యడానికి, బామ్మ దగ్గర ఎన్నో చిట్కాలున్నాయి. అందులోంచి మంచిదొకటి ఇవతలకి లాగింది బామ్మ. అప్పూకి జవాబు చెప్పకుండా తనలో తను పాడుకుంటున్నట్లు మొదలు పెట్టింది.

"ఆడవే చిలకా—ఆడవె నెమలీ
అయితే దుష్టుకి దూరం—
ఆడవె చిలకా—ఆడవె నెమలీ"

వెంటనే తపతప అడుగులు వినబడ్డాయి. భోజనాల గదిలో ఆడుకుంటున్న పిల్లలంతా బిలబిలలాడుతూ వచ్చారు. బామ్మ చుట్టూ మూగారు. "బామ్మా! బామ్మా! ఆపాటంతా

లేదు" అన్నారు.

"ఆ కథ మాకు చెప్పు" అంటూ వేధించారు.

అప్పూకూడా చటుక్కున లేచి కూర్చుంది. అడిగిన వెంటనే బామ్మ కథ చెప్పదు. చెప్పను, చెప్పను అంటూనే పూరిస్తుంది. ఆఖరికి "అబ్బ చంపుతార్రా" అంటూ నవ్వి పాతకథే మళ్లీ చెపుతుంది. పాత కథే పిల్లలంతా ఒళ్లంతా చెవులు చేసుకుని వింటారు. బామ్మ మొదలు పెట్టింది.

"అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక పులి. పాపం అది పండు ముసలిదై పోయింది. లేళ్లని వేటాడి తిందామంటే దానికి కాళ్లలో సత్తువ లేదు. ఒకరోజుని దానికి ఎంతో ఆకలేసింది. నక్క ఒకటి ఆ దారిని పోతోంది. పులికి నోరూరింది. కాని నక్క జిత్తులమారి. పులి దగ్గిరికి రాదుగా. అంచేత పులి అంది.

"నక్కబావా! నా అదృష్టం ఏమని చెప్పను. సమయానికి నువ్వు కనిపించావు. నేను కాశీ యాత్రకి బయలుదేరుతున్నాను. నాకు తోడుగా రావడానికి ఈ అడవిలో నువ్వు తప్ప ఇంకెవ్వరున్నారు? నా తోడా, మంచి ముహూర్తం దాటిపోనియ్యొద్దు" అంది.

"అమ్మమ్మ ఎంతమాట! ఈ అడవికి రాజుగారు తమరు. తమతో యాత్రకి పోవడమంటే పెట్టి పుట్టాలి. విజంగా ఈ అదృష్టం నాది. కాని మహారాజా! ఇంతటి పుణ్యాన్ని నే నొక్కణ్ణే ఎల్లా మూటగట్టుకోను? ఇంకా కొందరు స్నేహితుల్ని పిలుచుకువస్తాను. మనకి తోడుగా ఉండటానికి" అంది నక్క. కొద్ది సేపట్లో ఒక చిలకనీ, ఒక నెమలినీ, ఒక తాబేలునీ ఒక కొండముచ్చునీ వెంటబెట్టుకొచ్చింది. అయితే తనుమాత్రం జాగత్తగా అందరి వెనకా నడిచింది.

ఇంతమందిని చూడ్డంతోటే పులికడుపు నిండిపోయింది—అందరినీ ఎంతో పొగిడింది. ముహూర్తం మించిపోతుందేమోనని అంతా వెంటనే బయలుదేరారు తీర్థయాత్రకి. నాలుగడుగులు వేశారో లేదో ఆకొన్న పులి "అబ్బా, అందరం అలిసిపోయాం. ఆచెట్టు కింద కాస్సేపు కూర్చుని ఏవైనా తత్వాలు

ఆడవే చిలకా - ఆడవే నెమలి

చెట్టు నీడలో విశ్రమించారు. నక్క మాత్రం పులికి కాస్త దూరంగా కూర్చుని పాట మొదలు పెట్టింది. చిలకా, నెమలీ నాట్యమాడాయి. తాబేలు తల ఊపింది. కొండముచ్చు చప్పట్లు చరుస్తూ తాళంవేసింది. అతి భక్తిగా నక్క ప్రారంభించిన తత్వం ఏమిటంటే—

ఆడవే చిలకా ఆడవే నెమలీ
అయితే దుష్టుకి దూరం
తోసుకువస్తే ఆపదలు
తుర్రుమంటారు వేగిరం
వంటికి లొంగని కోటయ్యా
తుంటరి కూర్మం నీ శరీరం
ఆఖరి కింక కొండ ముచ్చుగతి
అయ్యో! ఘోరం ఘోరం.

నక్క నోటివెంట ఈ మాట లొచ్చాయో లేదో, పులి కోతిమీదికి దూకింది. చిలకా నెమిలీ తుర్రుమన్నాయి. తాబేలు తన కోట లోపల దాక్కుంది. ఇంక నక్కంటారా, అది ఎలా మాయమయిపోయిందో ఎవరికి తెలుసు? పులి తీర్థయాత్ర అంతటితో ముగిసింది. అది తన కాశీ చేరుకుంది.

ఈ కథ ఎన్నో చిలవలు, పలవలు పెట్టి ఎంతో అందంగా చెప్పింది బామ్మ. పిల్లలంతా మహా ముచ్చటపడిపోయి, నక్కపాడిన తత్వం పాడుకుంటూ మళ్లీ ఆడుకోడానికి గొంతెత్తి ఉత్సాహంగా పాడుతుంటే బామ్మ సన్నగా నవ్వుకుంది. అప్పూ పాడింది.

"ఆడవే చిలకా—ఆడవే నెమలీ
అయితే దుష్టుకి దూరం" ●

మాంగో బాబా ఊళ్లోకంతకీ పెద్ద కామందు. అతను ముందు అరుగుమీద హాయిగా హుక్కా పీలుస్తూ కూచున్నాడు. ఇంటిముందు పెద్ద ఆవరణ. దూరంగా ఆవరణకి ఆచివర, ఎవరో ఆడమనిషి పోతుంటే చూసి, "ఆఆకుపచ్చచీరకట్టుకుని పోతున్నది— మన ఆబోలీకాదూ? ఇల్లాపిలు," అన్నాడు ముఖంచిట్లించి గొంధల్యాతో, గొంధల్యా అతని నౌకరు. యజమాని హుక్కా ఆరిపోతే మళ్లా అంటించడానికని కూచున్నాడు.

ఆబోలి అతనిపాలికాపుపెళ్లాం. జడుస్తూ, సంకోచిస్తూ, తలవంచుకొని నిలబడింది, ఏవోతిట్లు తప్పవనుకుంటూ.

"ఏమిటిది ఆబోలీ" అంటూ దుయ్యబట్టాడు మాంగోబాబా. "ఈపూటకూడా పనికి పోతున్నావా? నీమొగుడుజ్వరంతో మంచమెక్కితే? చిన్నాచితుకూ, నీపిల్లలేం చూడగలరు అతన్ని? ఆ షావుకారింట్లో ధాన్యం దంచిన ఆనాలుగు డబ్బులూ లేకపోతే నీకేంగడవదా?"

వలలో చిక్కిన నెమిలిపుంజు

ఉంది; మాంగోబాబా భార్య సోనాబాయి, చెటి క్కన ఇంట్లోంచి గుమ్మంలోకొచ్చి. అసలు మాంగోబాబా కంటే ఈవిణ్ణి చూస్తేనే ఎక్కువ భయం పాలేళ్లకందరికీ. “ఏకేమన్నా కష్టమొస్తే మేంఆదుకోమా? నీకేమన్నా కావలిస్తే ఆమాత్రం సహాయం చెయ్యమా? పెళ్లాం ఇల్లాగేనా మొగుణ్ణి చూసుకోడం?”

“అదే నేననేది. పెళ్లాంఇల్లాగేనామొగుణ్ణి, చూసుకోడం?” అంటూభార్యని బలపరిచాడు మాంగోబాబా. అసలు అతను ఏం చెప్పినా యతికి ప్రతి అనేరకం సోనాబాయి. కొంచెంగయ్యాళి. ఈవేళ ఆమెతనమాటని బలపరచిందని మాంగోబాబాకి మహాసంతో షంగా ఉంది. తన కోపం అంత తీవ్రమయి నదికాదని సూచించడానికి, విరగబడినవ్వాడు మాంగోబాబా. “నువ్వు చెడ్డ ఇల్లాలివని అనడంలేదు నేను, ఆబోలీబాయీ. మీ ఆడ వాళ్లు ఒక్కొక్కప్పుడుబొత్తిగామూర్ఖంగా ప్రవర్తిస్తారు. మీలో మా తెలివైనవాళ్లు ఉన్నారనుకో — మీఅమ్మగారిలాంటివాళ్లు” అని కొంటెగా సోనాబాయివంకచూసి, మొదలుపెట్టాడు. “ఆపాతపాటలో నెమిలి పిట్టలాంటిదానివి నువ్వు.

“వలలో చిక్కిననెమిలిపుంచు గిలగిల లాడింది,

తెలివిమాలిన నెమిలిపెట్ట తెగ పాడే ఈపాట విని అంతానవ్వారు. ఆబోలి కూడా మొగం ముసుగుతో దాచి నవ్వింది.

మాంగో బాబాకి హుక్కాతోబాటు కొన్ని ఖులాసా చేరిస్తే తృప్తిగా హాయిగా ఉంటుంది. ఆనాటి ఉదయం ఈపాట చక్కగా అందాన్నిచ్చింది. అయితే ఏకథనన్నా ఊరికే సూచించి ఒదిలిపెట్టేరకం కాదు మాంగోబాబా. గోంధల్యాని దుయ్యబడుతూ అన్నాడు. “ఒరేచవటా!నువ్వెప్పుడూ ఇంతేరా. మిగతావాళ్లనవ్వుతుంటే దాకలా నోరుతెరుచుకుని నువ్వానవ్వుతావు. అసలీ నెమిలిపుంజూపెట్టా కథ నీజన్మలో ఎప్పుడన్నా విన్నావురా! అబ్బే ఏమోహం నువ్వెక్కడవిన్నావు?”

మాంగోబాబా అనుగ్రహం సంపాదించాలంటే, అతనేకథ చెప్పినాసరే అది ఎరగనట్టు నటించాలి అందరూ. అదొక శాసనంలాంటిది.

అంచేత గోంధల్యా ఈ కొత్తకథ వినడానికి అతికుతూహల పడుతున్నట్టుమొహం పెట్టాడు. నిజానికి వారంరోజులక్రితమే బజారులో కిరాణాదుకాణంలో తనయజమాని చెపుతూండగానే విన్నాడీకథ.

పనిలోకని బయలుదేరిన ఆబోలీ అల్లాగే నిలబడి పోయింది. అసలు అతని కథల్ని గురించి ఎగతాళిచెయ్యగల మనిషి చిరునవ్వుతో కుతూహలంగా కనిపెడుతూ నిలబడింది.

“వినరా మట్టిబుర్రా! ఈనెమిలిపుంజు కథని మాబామ్మ చెప్పింది నాకారేళ్లప్పుడు. అంతే ఆరేళ్లు! అరవయ్యేళ్లు నెత్తి మీదకొచ్చినా నీకీ కథ తెలియదు.” అని ఉపోద్ఘాతం చెప్పి అమితఉత్సాహంతో అందరి వంకా చూశాడు మాంగోబాబా. కథ ప్రారంభించాడు.

“అనగనగా ఒకనెమిలిపుంజూ, పెట్టా ఒక సెలఏట్లో దప్పితీర్చుకుని, దగ్గరున్న మామిడితోపులోకి మెల్లగా నడిచాయి. నెమిలిపుంజు నాట్యం ప్రారంభించింది. నెమిలిపెట్ట హుషారుగా పాడ్డంమొదలెట్టింది. చాటుగా వలపరుస్తున్న వేటగాణ్ణి పుంజూ, పెట్టా పట్టించుకోనేలేదు. వలని చూసి ఇదేదో మనుషుల ఆట వస్తువనుకుంది పుంజు. విరగబడినవ్వుతూ దానిమీద గెంతడం మొదలు పెట్టింది. దానికాళ్లు అందులో చిక్కుపడ్డాయి. విడిపించుకోడానికి గింజుకున్నకొద్దీ, వొళ్లంతా గాయమైపోయింది. బాధ ఎక్కువైంది. నెమిలిపెట్టమాత్రం తనపాటలో మునిగిపోయి, నెమిలిపుంజు అవస్థను గమనించనేలేదు, అది ఇంకా జోరుగా పాడ్డం మొదలెట్టింది.”

మాంగోబాబా మంచి ఉత్సాహంగా చెప్పాడీకథ. పకపకనవ్వుతూ, ఆపదం మళ్లా పాడాడు.

“వలలో చిక్కిన నెమిలిపుంజు గిలగిల్లాడింది. తెలివి మాలిన నెమెలీ పెట్టా తెగ పాడేస్తోంది.”

ఆబోలీ ముసుగులోపలే చిరు నవ్వు నవ్వుకుంటూ తన ఇంటి మొగం పట్టింది. తన మొగుడిమీద యజమాని చూపిన అక్కరకు ఎంతో తృప్తి పడింది.

సోనాబాయి పక పక నవ్వుతూ వంటఇంట్లోకి పోయింది.

గోంధల్యా తన యజమాని చమత్కారానికి నవ్వు ఆపుకోలేకపోతున్నట్లు నటిస్తూ, హుక్కాలో నిప్పేసి, వూదడం మొదలుపెట్టాడు— ఆకథ అతని వూపిరితిత్తుల్లో